www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 29, నవంబర్ 2025 పేజీలు:4



# ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్క్!





- నాడు నమ్మి వచ్చిన వారికే నేడు టికెట్లు
- ఆయనను గెలిపించిన వారిని.. తాను గెలిపించే ప్రయత్నాలు ముమ్మరం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 28:

వనపర్తి నియోజకవర్గంలో 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు పనిచేసిన నాయకులపై ఎమ్మెల్యే మేఘారెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం సాధించిన రోజే నవంబర్ 30 వరకు తన వెంట ఉన్న అనుచరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పిస్తానని బాహటంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు రావడంతో ఎమ్మెల్యే వెంట ముందు నుంచి నడిచిన వారికే అవకాశం మిగతా 2లో..





## రైతు రాజ్యం అంటే ఇదేనా?

- కొనుగోలు కేంద్రాలు, అధికారులు ఏకమై రైతులకు పంగనామాలు
- నిబంధనలకు విరుద్ధంగా తూకం చేస్తే గల్లాపట్టి అడగండి
- బీసీ పొలిటికల్ జెఏసి ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

2



## ఏసీబీ వలలో లంచగొండి అధికారి

- భూమి మ్యుటేషన్ కోసం రైతు వద్ద రూ.20వేలు డిమాండ్ చేసిన తహశీల్దార్
- ఏసీబీని ఆశ్రయించిన అన్నదాత

2







# ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్క్!



(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తారనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో మేఘారెడ్డి గెలుపునకు కృషిచేసిన వారంతా స్థానిక సంస్థల్లో తమ ప్రాతినిధ్యం నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయన రాజకీయ చతురతపై అవగాహన లేని కొందరు నాయకులు అటు ఇటు గ్రూపులు మారుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించిన నాయకులు సైతం స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేకు దగ్గరయ్యేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ మొదటి నుంచి మేఘారెడ్డి వెంట ఉన్న నాయకులతో పాటుగా ఎమ్మెల్యే నిశితంగా పరిశీలిస్తుండడంతో ఎక్కడికక్కడ ఏ ఎండకు ఆ గొడుగు పట్టేవారికి చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగానే ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. స్వార్థ, అవకాశవాద రాజకీయాలు చేసేవారి కుప్పిగంతులను తాను కూడా సహించనని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విజయోత్సవ ర్యాలీలో భాగంగా రాజీవ్ చౌరస్తాలో వెల్లడించిన ఆనాటి మాట ప్రకారమే పార్టీలో ముందు నుంచి ఉన్న నాయకులకు అవకాశం ఇస్తానని తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే ఇచ్చిన మాట మేరకు వ్యవహరిస్తున్నారనే భావన కాంగ్రెస్ లో చోటుచేసుకుంది.

### ఇచ్చిన మాటకు ఆదర్శ రాజకీయాలు

రాజకీయ నాయకులు సాధారణంగా ఏదైనా హామీ ఇచ్చినా, మాట ఇచ్చినా కాలక్రమంలో సునాయాసంగా వాటిని విస్మరిస్తుంటారు. కానీ ఎమ్మెల్యే మేఘారెడ్డి మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఆదర్శ రాజకీయాలకు అడుగులు వేస్తూ నమ్మినవారికి భరోసా కల్పిస్తున్నారు. ఎంపీపీ నుంచి అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన 2023 నవంబర్ 30 వరకు కాంగ్రెస్ పార్టీలో నమ్మకద్రోహం చేయకుండా కీలకంగా వ్యవహరించిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడంలో ఏమాత్రం వెనకాడడం లేదు. ఇచ్చిన మాట కోసం హుందా రాజకీయాలు చేస్తున్న మేఘారెడ్డి భవిష్యత్తులో సింబల్ పై వచ్చే ఎన్నికలలోను ఇదే ఒరవడి కొనసాగిస్తారని ఆ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చర్చించుకుంటూ నాయకుడి మాటే శిరోధార్యం అంటూ కేరింతలు కొడుతూ రాజకీయ ఉత్సాహంలో మునిగిపోతుండడం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడుతున్నారనే అంశమే ప్రధానంగా మారింది.

# రైతు రాజ్యం అంటే ఇదేనా?

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 28:**

ప్రభుత్వ పెద్దలు రైతులను రాజులను చేస్తామని చెబుతారు.. కాని ఆరుగాలం శ్రమించిన పంటను కొనకుండా ఎండలో కూర్చోబెట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పెబ్బేరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో రైతుల కల్లాలను మరియు తూకాలను పరిశీలించి మాట్లాడారు. నెల రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రంలో వడ్లను ఆరబోసుకుంటే కొనే దిక్కులేదని వాపోయారు. కొందరివి ఇన్ని రోజులకు తూకాలు అవుతుంటే రైతులను అమాయకులను చేసి 43, 42 కిలోలు తూకం చేస్తున్నారని, ఈ విషయమై సివిల్ సప్లయ్ డీఎంను విచారించగా 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం చేయాలని చెబుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లు ప్రజా ప్రతినిధులు రైతులను నిండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రోజూ ఏసీ కార్లల్లో తిరుగుతున్నారు.. ఎండలో కష్టపడుతున్న రైతులను మాత్రం గాలికొదిలేశారని, పీఏసీఎస్ ఛైర్మన్ ఇక్కడికి వచ్చి గల్ల పట్టి ఎక్కువ తూకం ఎందుకు వేస్తున్నారని అడగాల్సింది పోయి ఏదీ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇక్కడ లారీల సమస్య కూడా ఉందని, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం త్వరగా తరలించడం లేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్,దేవర శివ, వడ్డె రాజు, రమేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో లంచగొండి అధికారి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 28:**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో లంచం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. భూమి మ్యూటేషన్ కోసం రైతు నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ తహసీల్దార్ వీరగంటి మహేందర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించిన వివరాల ప్రకారం.. పెద్దవంగర మండలం పడమటి తండాకు చెందిన భూక్యా స్వామి గత మార్చిలో మృతి చెందాడు. ఆయనకు గంట్లకుంట గ్రామ శివారులోని సర్వే నంబర్లు 212/2, 228/5, 227/5ల్లో మొత్తం 8.06 గుంటల భూమి ఉంది. ఈ భూమిని తన కుమారుడు భూక్యా బాలు పేరుపై వారసత్వంగా మార్చుకునేందుకు బాలు సెప్టెంబర్ 20న మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు స్వీకరించిన తహసీల్దార్ మహేందర్, సంబంధిత భూమిపై విచారణ చేయమని ఆర్ఐకి ఆదేశించారు. విచారణలో కుటుంబ వారసత్వ హక్కులు స్పష్టంగా ఉన్నాయని, మ్యూటేషన్‌కు ఎలాంటి అడ్డంకులు లేవని తేలడంతో అక్టోబర్ 24న కుటుంబ సభ్యుల సంతకాలను కూడా సేకరించారు. అయినప్పటికీ మ్యూటేషన్ ప్రక్రియను పూర్తి చేయకుండా తహసీల్దార్ రూ.20 వేలు లంచం డిమాండ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.



భారీ మొత్తాన్ని ఇవ్వలేని బాలు, రూ.15 వేలకు ఒప్పుకుని తన బంధువు ధరావత్ మురళీనాయక్‌తో కలిసి ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు సన్నాహాలు చేసి లావాదేవీలపై నిఘా పెట్టారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు డ్రైవర్ గౌతమ్ కార్యాలయం ఎదుట బాలు చేతిలో నుంచి రూ.15 వేలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి అతన్ని పట్టుకున్నారు. తరువాత నిర్వహించిన కెమికల్ టెస్టులో ఆరోపణలు నిజమని తేలడంతో తహసీల్దార్ మహేందర్, డ్రైవర్ గౌతమ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని, వారిని ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. దాడుల్లో ఏసీబీ సీఐలు ఎల్.రాజు, ఎస్.రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ విద్యాధికారి అంజిలయ్య




**నేటిఫోకస్ న్యూస్: బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 28**

బాలికల ఆత్మరక్షణకు కరాటే విద్య కవచం లాంటిదని వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల విద్యాధికారి కె. అంజలయ్య అన్నారు. మర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ (ప్రధానమంత్రి , స్కూల్స్, రీజియన్ ఆఫ్ ఇండియా) పథకం కింద కరాటే తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు కేంద్ర ప్రభుత్వం పరంగా ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, చదువుతోపాటు ఆత్మ రక్షణ కోసం బాలికలు కరాటే నేర్చుకోవాలని అన్నారు. కరాటే శిక్షకుడు అయిన సీనియర్ కరాటే మాస్టర్ సింగూరి. సంగయ్య బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ మాట్లాడుతూ తాను మర్పల్లి మండలంలో గత 35 సంవత్సరాలుగా కరాటే విద్య నేర్పిస్తున్నానని అన్నారు. కరాటే కల నేర్చుకోవడం ద్వారా ఓపిక, సహనం, పట్టుదల, ఏకాగ్రత. బలపడతాయని అన్నారు.

కరాటే విద్య నేర్చుకున్న విద్యార్థులకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని, దీనితో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయులను ఎన్నికల విధులు కేటాయించడం సరికాదు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 28**

విశ్రాంత ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయించడం సరికాదని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి సుధాకర చారి, జిల్లా అధ్యక్షులు గన్నోజు ప్రసాద్ లు అన్నారు. ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో మినహాయింపు సంబంధించి శు క్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్ లను ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గన్నోజు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారిలు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలపై అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయించడం సరికాదన్నారు. ఉద్యోగ విరమణకు ఆరు నెలల సమయం ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో నియమించకూడదనే నిబంధనను పాటించకపోవడం సరికాదన్నారు. ఎన్నికల విధుల్లో పని అనుభవం లేని జూనియర్ ఉపాధ్యాయులకు ఆర్ఓ డ్యూటీలను కేటాయించడం సరికాదన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎస్ టియు నాయకత్వం ప్రతిపాదించిన అభ్యర్థనలకు జిల్లా అధికారులు సమ్మతి తెలిపారు. ఈ అంశాలపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.





## దేశ సమైక్యతకు ఆర్ఎస్ఎస్ రక్షణ కవచం లాంటిది


**-మహిళా శక్తి.. పర్యావరణంపై సప్తశక్తి సంఘం ఆధ్వర్యంలో అవగాహన.**

**పెద్దమండడి నేటి ఫోకస్ న్యూస్:**

దేశ సమైక్యతకు ఆర్ఎస్ఎస్ తోపాటు దాని అనుబంధ సంస్థలు రక్షణ కవచం లాంటివని బిజెపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన అన్నారు. శుక్రవారం పెద్దమండడి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ప్రధాన మాతాజీ అరుణ ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కుటుంబంలో మహిళల పాత్ర, పర్యావరణ పరిరక్షణ వంటి ముఖ్యాంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు, కుటుంబంలో స్త్రీ పాత్ర అత్యంత ముఖ్యమైనద ని కుటుంబం బాగుంటేనే సమాజం, దేశం బాగుంటుందన్నారు. అనంతరం స్వాతి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించి రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల బోధనల ద్వారా పిల్లలలో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో శ్వేత పాల్గొన్నారు.

## గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 28**




వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభమైంది మర్పల్లి మండలంలో 2025 డిసెంబర్ 14వ తేదీ నాడు రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి ఎన్నికల కోసం నామినేషన్లు వేసుకోవడానికి 2025 నవంబర్ 30వ తేదీ గ్రామపంచాయతీలు నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. మర్పల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా 246 వార్డ్ మెంబర్లు ఉన్నాయి. 29 మంది సర్పంచులకు 264 మంది వార్డ్ మెంబర్లు ఎన్నికల నిర్వహణకు 264 పోలింగ్ కేంద్రలు ఏర్పాటు చేయనున్నారు .పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు ముగుస్తుందని తెలిపారు. గంట విరామం ఇచ్చి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది. మండల ప్రభుత్వ అధికారులు తెలిపారు.

# టియుడబ్ల్యూజే మహాధర్నాని విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ఐజేయు కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 28



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు హౌరాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ఐజేయు కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్%డ%బి గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులను జారీ చేయాలని, జర్నలిస్టులకు కీలకమైన ఆరోగ్య భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలను తక్షణం ఏర్పాటు చేసి మీడియా హక్కులను రక్షించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్య తరగతి పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే అవి నిలదొక్కుకోవడం కష్టమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా డిసెంబర్ 3న మాసబ్ ట్యాంక్ దగ్గర జరిగే మహా ధర్నాలో జర్నలిస్టులంతా పెద్దఎత్తున పాల్గొని తమ డిమాండ్లను గట్టిగా వినిపించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఐజేయు కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, జిల్లా ఈసీ సభ్యులు గిరుకత్తుల శ్రీనివాస్ గౌడ్, అండెంకృష్ణ, అంకం సురేష్, రాము, శ్రీకాంత్, సంతోష్, భాస్కర్, రామకృష్ణ, కృష్ణ, రామ్మూర్తి, వీరన్న, వీరాంజనేయులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 28



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పోతుల గూడ గ్రామంలో స్థానిక సంస్థల ఎలక్షన్ సందర్భంగా అందోల్ నియోజకవర్గం మండలాధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 28



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం శుక్రవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అధ్యక్షతన 50 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోహిత్ పిల్లల హాస్పిటల్ యానివర్స్ డే సందర్భంగా హాస్పిటల్ లో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిడిజిలు డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి, పిడిజి లక్ష్మీనరసింహారావు, జిఎంటి కోఆర్డినేటర్ పి.వెంకట్ రెడ్డి, డాక్టర్ సునీల్, డాక్టర్ స్పందన, డాక్టర్ గణేష్, ఆర్సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్ కుమార్, క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాంచ్య తండ పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మహమూద్ ఉద్యోగ విరమణ అభినందన సభ





**ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మహమూద్ కి ఘనంగా సన్మానం**

**విరమణ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు అల్పాహార ముడి సామాగ్రి, స్నాక్స్ వితరణ**

మరిపెడ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 28:

మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామ పరిధిలోని మాంచ్య తండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మహమూద్ ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం చిల్లంచర్ల ఉన్నత పాఠశాలలో శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యోగ విరమణ అభినందన సభలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిల్లంచర్ల ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ షేక్ మహమూద్ తన ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని, విద్యార్థులకు చేసిన సేవలు వెలకట్టలేవని, మంచి ఉపాధ్యాయునిగా ఆయన పనిచేసిన పాఠశాలాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న ఎల్లంపేట కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీ భాస్కర రావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగులకు సర్వసాధారణం అయినప్పటికీ , ఉపాధ్యాయులు విద్యార్థులకు మరియు పాఠశాలలకు చేసిన సేవలు వెలకట్టలేనివి, షేక్ మహమూద్ విషయ నిపుణునిగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవారు అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు షేక్ మహమూద్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా 30 సంవత్సరాలు పనిచేసి, విద్యా బోధనలో విద్యార్థుల మధ్య గడిపిన జీవితం ఏనాటికి మరవరానీదని, ఈ ఉపాధ్యాయ జీవితం ఎంతో సంతృప్తి ఇచ్చిందని, నేను బోధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడం తనకు సంతృప్తినిచ్చిందని, నేను ఈ ఉద్యోగ జీవితంలో 30 సంవత్సరాల పాటు పనిచేయడానికి కారణం తన కుటుంబ సభ్యులు అని అన్నారు . ఈ ఉద్యోగ విరమణ సందర్భంగా చిల్లంచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, నా ఆప్త మిత్రుడు చింతల సురేష్ మానసల ఆర్థిక సహకారంతో అల్పాహారానికి కావలసిన ముడి సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సీ చైర్మన్ మాధవి, ఉపాధ్యాయ సంఘ నాయకులు గుర్రం వెంకన్న, హఫీజర్, మంగు, ఉపాధ్యాయులు నరహరి, తేజస్విని, సామ్సన్ సుధాకర్, శ్రీనివాస్, చింతల సురేష్ , రామయ్య, తోట రమేష్ పాల్గొన్నారు.